క్లుప్తంగా

నేడు తెనాలిలో జానపద కళా సదస్సు

తెనాలిఅర్బన్: అభ్యుదయ కళాసమితి తెనాలి వారి ఆధ్వర్యంలో కొత్తపేటలోని అతిథి హోటల్‌లో జానపద కళా సదస్సు నిర్వహించ నున్నట్లు కన్వీనర్ బొల్లిముంత కృష్ణ ఒక ప్రకట నలో తెలిపారు. సాయంత్రం 4గంటలకు జరిగే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రచయిత, జానపద కళల విశ్లేషకులు బేరం సుందరరావు, పలువురు జిల్లా జానపద కళాకారులు పాల్గొం టారని చెప్పారు. సాహితీవేత్తలు, అభిమా నులు పాల్గొనాలని కోరారు.

సైనికుల ధీరత్వాన్ని స్మరించుకుందాం

తెనాలిఅర్బన్: పాకిస్తాన్‌పై 1971లో జరిగిన యుద్ధంలో భారత సైనికులు చూపిన తెగువ అందరూ స్మరించుకోవాలని 22వ బెటా లియన్ పీఐ స్టాఫ్ సుబేదార్ అవతార్ సింగ్, ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాబీలు తెలి పారు. 22వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర హైస్కూల్‌లో శనివారం విజయ దివాస్ సెమినార్‌ను నిర్వహించారు. పాకిస్థాన్, ఇండియా మధ్య జరిగిన రెండు యుద్ధాలను గురించి విద్యార్థులకు వివరించారు. సమావే శంలో ఎన్‌సీసీ అధికారులు చిలకా సుంద రావు, బి.శ్రీనివాసరావు, పరిశ సర్దార్, ఉపా ధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల తనిఖీ



తెనాలి: ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం శనివారం రూరల్ మండలం నం దివెలుగు గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠ శాలను సందర్శించారు. పాఠశాల పనితీరు, విద్యార్థుల బోధన అంశాలను తెలుసుకు న్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లా డారు. సమ్మేటివ్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో సెల్ఫీ దిగారు.

పుస్తకాలు పంపిణీ



తెనాలి: లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక కొణిజేటి రోశయ్య మార్గ్‌లోని ముస్తీమస్తాన్ ఉర్దూ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యుడు సంకా తిరుమలరావు జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేశారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకరపర్తి సుబ్రహ్మణ్యం, అయి నాల మల్లేశ్వరరావు, నంబూరు శ్రీకుమార్, పాదర్తి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని షేక్ దిల్‌బహార్ పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించేందుకు పోటీ పరీక్షలు దోహదం

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయని పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ కేఎల్ జ్ఞానేశ్వరి తెలిపారు. శనివారం పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళా శాలలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలలో కావూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని వై.వైష్ణవి ప్రథమ స్థానం, పిట్టలవానిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి డి.షణ్ముఖ మణికంఠ ద్వితీయస్థానం , ఖాజీపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి బి.శి వబ్రహ్మారెడ్డి తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేఎల్ జ్ఞానేశ్వరి బహుమతులు అందజేశారు. ఈ టాలెంట్ టెస్టుకు పిట్టలవానిపాలెం, నగరం, కర్లపాలెం , చెరుకుపల్లి మండలాల పరిధిలోని పిట్టలవా నిపాలెం, ఖాజీపాలెం, యాజలి, పెదపల్లె గొల్లపాలెం, మంతెనవారిపాలెం, చందోలు, చినమట్లపూడి, కావూరు, అల్లూరు పాఠశా లల నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. అధ్యాపకులు డి.మాధవి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మల్లికార్జునరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత



కర్లపాలెం: పూరి గృహాలలో నివసిస్తున్న గిరి జనులకు నివాస గుడారం, నిత్యావసర సరు కులు అందజేయటం అభినందనీయమని తహసీల్దార్ కేశవ నారాయణరావు తెలిపారు. కర్లపాలెం మండలంలోని పేరలి, తుమ్మ లపల్లి, చింతాయపాలెం, కర్లపాలెం గ్రామాల పరిధిలో పూరిగృహాల్లో నివసిస్తున్న 66 కుటుం బాలలోని గిరిజనులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో శనివారం నివాస గుడారం పర దాపట్టా, నిత్యావసర సరుకులు అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ కర్లపాలెం మండల చైర్మన్ పోలీస్‌రావు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా చైర్మన్ నారాయణభట్టు ఆధ్వ ర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

ఏసుక్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి



వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్



జేఎంజే కళాశాలలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఫాదర్ స్లీవా, ప్రిన్సిపాల్ సిస్టర్ షైనీ

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- ది యునైటెడ్ పాస్టర్స్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

తెనాలి: ది యునైటెడ్ పాస్టర్స్ అండ్ గాస్పెల్ వర్కర్స్ ఆధ్వర్యంలో స్థానిక అయితానగర్‌లో శుక్ర వారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, క్రిస్మస్ స్టార్‌ను వెలిగించి, కేక్ కట్‌చేశారు. అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజే సిన ఎమ్మెల్యే శివకుమార్, ఏసుక్రీస్తు చల్లని దీవె నలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలన్న ఆకాంక్షను వ్యక్తంచేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ ఆరుమళ్ల కోటేశ్వరరావు, ఈరే మినిస్ట్రీస్ అధ్యక్షుడు బిషప్ సుధీర్‌కుమార్, పలు వురు పాస్టర్లు పాల్గొన్నారు. పలువురు ఏసుక్రీస్తు గీతాలను ఆలపించారు. క్రిస్మస్ సందేశాన్ని వినిపిం చారు. యునైటెడ్ పాస్టర్స్ అండ్ గాస్పెల్ వర్కర్స్ అధ్యక్షుడు పినపాటి జాన్‌పాల్, తెనాలి ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, ఇమ్మానుయేలు ప్రార్థనా గోపురం నిర్వాహకుడు ఎ.భానుప్రసాద్, డాక్టర్ ఇమ్మానుయేల్‌దాస్, కె.ఇబ్రహీం పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ....

యంగ్ జనరేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పట్టణా నికి చెందిన యంగ్ జనరేషన్ వెల్ఫేర్ సొసైటీ నలు గురు దివ్యాంగులకు రూ.40 వేల విలువైన నాలుగు ట్రైసైకిళ్లను శనివారం అందజేశారు. వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో వీటిని ఎమ్మెల్యే శివ కుమార్ చేతులమీదుగా దివ్యాంగులు వెంకటరావు, అన్నారావు, సంపత్‌కుమార్, ఆదినారాయణకు పం పిణీ చేశారు. సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ సాదిక్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. పార్టీ నాయకులు అడుసుమల్లి శ్రీనివాసరావు, కఠారి హరీ ష్, యాతాటి అనిల్, గుర్రం హేమలత, అక్కిదాసు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ

తెనాలిఅర్బన్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సిరి మహిళా సాధికారక వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో శనివారం హెచ్‌ఐవీతో బాధపడుతున్న 10మం ది మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. తెనాలి టీబీ యూనిట్ సూపర్‌వైజర్ టి.రవికుమార్, క్రెడ్ సొసైటీ సెక్రటరీ సిహెచ్ సురేష్, సిరి మహిళా సాధికారక సొసైటీ వెల్ఫేర్ అధ్యక్షురాలు రేష్మా, సభ్యులు అన్న మణి, రమణ, రిబ్కా, ప్రాజెక్ట్ మేనేజర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు పుట్టుకలోని ఆంతర్యాన్ని తెలుసుకోవాలి

తెనాలిఅర్బన్: క్రీస్తు పుట్టుకలోని ఆంతర్యాన్ని ప్రతిఒ క్కరూ తెలుసుకోవాలని ఆర్‌సీఎం చర్చి ఫాదర్ డాక్టర్ స్లీవా పేర్కొన్నారు. జేఎంజే మహిళా కళాశా లలో శనివారం సాయంత్రం సెమిక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు మనుష్యకుమారు డిగా లోకానికి వచ్చారని చెప్పారు. ఆయన బోధిం చిన శాంతి, దయ, కరుణ వంటి లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. అలాగే క్రీస్తు పుట్టుక నాటికను ప్రదర్శించారు. కరస్పాండెంట్ డాక్టర్ ట్రీసా, ప్రిన్సి పాల్ డాక్టర్ షైనీ, వైస్ ప్రిన్సిపాల్ మేరీ శారద, పలు వురు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

21న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్



ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తెనాలిఅర్బన్: వైఎస్సార్ సీపీ తెనాలి నియోజక వర్గం ఆధ్వర్యంలో ఈ నెల 21న గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. గంగానమ్మపేటలోని వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ కార్యాల యంలో శనివారం గ్రాండ్ సెమీ క్రిస్మస్‌కు సం బంధించిన ఆహ్వానపత్రాన్ని వారు ఆవిష్కరిం చారు. ఉదయం 10.30గంటలకు నూకల రామ కోటేశ్వరరావు కల్యాణ మండపంలో (పాత రాజ్యం థియేటర్) సెమీ క్రిస్మస్ జరుగుతుం దని చెప్పారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొంటారని వివ రించారు. నియోజకవర్గ పరిధిలోని పాస్టర్‌లకు నూతన వస్త్రాల బహూకరణ, ప్రేమవిందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పాస్టర్‌లు, క్రైస్తవులు పాల్గొనాలని కోరారు. కౌన్సిలర్ దాసరి వీర వసంతరావు, వైఎస్సార్ సీపీ నాయకులు నాలం ప్రభాకర్, పినపాటి నిరంజన్, కాకి మనోజ్, అక్కిదాసు కిరణ్‌కుమార్, గౌరికపూడి బాలరాజు, కఠెవ రపు దేవయ్య, కనపర్తి అనిల్‌కుమార్, కాకి దేవసహాయం, కొమ్ము రాయల్, పినపాటి అనిల్ పాల్గొన్నారు.

దేవస్థానం పునర్నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, పుష్ప దంపతులు

చివలూరు(కొల్లిపర): చివలూరు గ్రామంలో నెల కొన్న రుక్మిణి సత్యభామ సమేత మదన గోపా లస్వామి వారి దేవస్థాన పునఃనిర్మాణ భూమి పూజ మహోత్సవం శనివారం భక్తుల నడుమ అర్చకులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో వైభవం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పుష్పదంప తులు పాల్గొన్ని భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి, ఎంపీటీసీ పృథ్వీకుమార్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఎద్దులబండి విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన..

తెనాలిటౌన్: మార్కెట్‌యార్డు ఆవరణలో ఏర్పాటు చేయనున్న ఎద్దులబండి విగ్రహ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అవుతు సీత నగేష్‌రెడ్డిలు పరిశీలించారు. మార్కెట్‌కమిటీ నిధులు రూ.6ల క్షలు, మున్సిపాలిటీ నిధులు రూ.9.50లక్షలతో పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మార్కెట్ యార్డులో ఎద్దులబండి, రైతు, నాగలితో నిర్మాణం చేస్తున్నారు. ఆకర్షణీయంగా ఉండే విధంగా పనులు చేయాలని ఎమ్మెల్యే సంబం ధిత కాంట్రాక్టర్లు, అధికారులకు సూచించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి జె.వి.సుబ్బారావు, కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, గుదిబండి రమేష్‌రె డ్డిలు ఉన్నారు.

నెహ్రూనికేతన్‌లో కల్చరల్ ఫెస్ట్



తెనాలిఅర్బన్: బోసురోడ్డులోని నెహ్రూనికేతన్ జూనియర్ కళాశాలలో శనివారం కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థులు డ్యాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్ మాట్లా డుతూ విద్యార్థులోని ఒత్తిడిని తగ్గించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయ న్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్, కొరియోగ్రాఫర్ శ్రీకాంత్, శ్రీనివాస్, గాయత్రి, మౌనిక, ఉపాధ్యాయులు జ్యోతి, అని ల్‌కుమార్, ప్రిన్సిపాల్ వి.శేషగిరిరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.నాగశంకర్ పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

పాత గుంటూరు: రాజాగారి తోటలోని వెం కటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా ఘట్టమనేని సేవా సమితి ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలుగువీర లేవరా పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు పర్వేజ్ చిష్టి అధ్యక్షత వహించారు. కృష్ణ నటించిన చిత్రాల్లోని పాటలకు కళాకారుల డ్యాన్స్ అభిమానుల్ని ఆకట్టుకుంది.

రూ. 60 లక్షల పనులకు రికార్డులు సక్రమమే

- డీఆర్‌డీఏ డీఎల్‌డీఓ (డ్వామా) బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీహెచ్ సువార్త
- ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నదే ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉద్దేశం
- అప్పటి జేఈ, టీఏలను విచారించిన ఏపీడీ

భట్టిప్రోలు: ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద చేసిన ప్రతి పనికి ఎం.బుక్, రికార్డులలో నమోదు చేయడం, నోట్‌క్యామ్ ఫోటోలు తీయడం తప్పని సరి అని డీఆర్‌డీఏ డీఎల్‌డీఓ (డ్వామా) బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీహెచ్ సువార్త తెలిపారు. భట్టిప్రోలు మండలంలో డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖల పరిధిలో ఉపాధి హామీ కింద ఎటు వంటి పనులు జరగలేదని ఇటీవల భట్టిప్రోలుకు చెందిన తూనుగుంట్ల సాయిబాబా స్పందనలో ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశానుసారం ఆమె శనివారం భట్టిప్రోలు విచ్చే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే ఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన రికార్డులు, ఎం.బుక్‌లను క్షుణ్ణంగా పరిశీలించి ఎటు టువంటి అవినీతి జరగలేదని నిర్ధారించారు. 13 పనులకు సంబంధించి రూ. 60 లక్షలతో నిర్వహిం చిన పనులకు రికార్డులు అన్నీ సక్రమంగానే ఉన్నాయని తెలిపారు. అవినీతి జరిగిందని ఫిర్యాదు చేసిన సదరు వ్యక్తికి సమాచారం అందజేయడం జరి గిందని చెప్పారు. ప్రస్తుతం గురజాల నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం జేఈగా పని చేస్తున్న జయ చంద్రకుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు ఎం.రామకోటి, పి.సుధీర్‌లను ఆమె పలు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ పనులన్నీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ పర్యవేక్షణలో జరిగాయని చెప్పారు. ఇందులో ఎటువంటి అక్ర మాలకు తావు లేదని పేర్కొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

సాంఘిక సంక్షేమశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రాజ డెబోరా



పరీక్ష కిట్లను అందజేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రాజడెబోరా

రేపల్లె: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశిం చుకుని రాబోవు పదవ తరగతిలో ఉత్తమ ఫలి తాలు సాధించాలని సాంఘిక సంక్షేమశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జె.రాజడెబోరా అన్నారు. పట్టణంలో బీసీ కళాశాల బాలుర వసతి గృహం లో పదవ తరగతి విద్యార్థులకు శనివారం నిర్వహించిన ప్రతిభకు ప్రేరణ శిక్షణా తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. పాఠశాలలో చదువుకునే సమయం లో ఎటువంటి సందేహాలు కలిగినా ఉపాధ్యాయు లను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోటరీ క్లబ్ అందజే సిన పరీక్ష కిట్లను అందజేశారు. రోటరీ క్లబ్ సభ్యులు సక్సేనా, పీఎస్ఎస్ ప్రసాద్, సాంఘిక సంక్షేమశాఖ అధికారి కట్టా సత్యనారాయణ, వార్డె న్లు పీఎస్ఎస్ ప్రసాద్, కె.శ్రీనివాసరావు, సుజాత, లక్ష్మీప్రసన్న, పద్మావతి, నిర్మల, తది తరులు పాల్గొన్నారు.

శివలక్ష్మిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

బాపట్ల: కొండపాటూరు గ్రామంలో రజక మహి ళపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ధోబి మహాసంఘ్ అధ్యక్షుడు అన్నవరపు నాగమల్లే శ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న నిడుబ్రోలు శివ లక్ష్మిని అన్నవరపు నాగమల్లేశ్వరరావు శనివారం పరామర్శించారు. ఈసందర్భంగా నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ కొండపాటూరు గ్రామంలో చెరువును ఆక్రమించారని ప్రశ్నించినందుకు నిడు బ్రోలు శివలక్ష్మి ఇంటిపై దాడి చేసి, జుట్టు పట్టుకొని బయటికి ఈడ్చి, దుస్తులు చింపి, ఆమెను కడు పులో తన్ని అవమానకరంగా ప్రవర్తించిన ఎంపీ టీసీ భర్త పటకమూరి బ్రహ్మాజీని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కుల దూషణ చేసి మహిళ అని కూడా చూడకుండా విచక్షణారహితం గా దాడి చేసిన వారిని దిశ చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. పరామర్శించిన వారిలో రజక సంఘం నాయకులు బాపట్ల రవికు మార్, పూర్ణ, స్వామి, సాంబయ్య, గోపి, వంశీకృష్ణ, జై భీమ్ నియోజకవర్గ అధ్యక్షుడు బడుగు భరత్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శీలం రోజస్ బాబు తదితరులు ఉన్నారు.

వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



వెల్లటూరు(భట్టిప్రోలు): భట్టి ప్రోలు మండలం వెల్లటూ రులో శనివారం వీఆర్వో సం స్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను గ్రామ మాజీ సర్పంచ్ చౌటూరి లక్ష్మి కట్ చేసి చిన్నా రులకు పంపిణీ చేశారు. స్థానిక ఎస్టీ కాలనీలో జరిగిన ఈ వేడుకలలో భాగంగా 40 మంది స్టడీ సెంటర్ చిన్నారులకు 115 మంది మ్యాక్స్ గ్రూప్ సభ్యులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. వీఆర్వో సంస్థ ద్వారా వేమూరు, రేపల్లె నియోజకవర్గాల పరిధిలోని నాలుగు మండలాలలోని 710 మందికి ఈ కానుకలు పంపిణీ చేసినట్లు నిర్వా హకులు తెలిపారు. జీసీ స్కూల్ టీచర్ కృష్ణప్రియ, వీఆర్వో సంస్థ వలంటీర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు జిల్లా చాంపియన్‌షిప్



చుండూరు(భట్టిప్రోలు): గుం టూరు బ్రహ్మానంద రెడ్డి స్టేడి యంలో శనివారం జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీ లలో చుండూరు మండలం యడ్లపల్లి ఆలపాటి వెంకట్రా మయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ చూపి జిల్లా చాంపియన్‌షిప్ సాధించారు. మొత్తం 24 మంది విద్యా ర్థులు ఈ అథ్లెటిక్స్ పోటీలలో పరుగు పందెం, రిలే పరుగు పందెం, లాంగ్ జం ప్, రిలే లాంగ్ జంప్‌లలో వివిధ విభాగాలలో పాల్గొనగా 9 మంది ప్రథమ, 10 మంది ద్వితీయ, ముగ్గురు తృతీయ స్థానాలు సాధించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ వేమూరి శరత్‌బాబును జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకటే శ్వరరావు, హెచ్‌ఎం కుర్రా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పంటనష్టం అంచనాలు పరిశీలన

చంపాడు(వేమూరు): తుఫాన్ వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని మండల వ్యవసాయాధికారి సునీత తెలిపారు. వేమూరు మం డలంలోని చంపాడు గ్రామంలో పంట నష్టం అంచనాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 18 నాటికి అంచనాలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు, కౌలు రైతులు త్వరగా పంట నష్టం అంచనాకు సహకరించాలని ఆమె కోరారు. ఇప్పటివరకు 10,500 ఎకరాలకు పంట నష్టం అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి 22 వరకు ఆర్బీకేలలో జాబితా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన



కొల్లిపరలో జగనన్న లేఅవుట్-2లో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ చంద్రమోహన్

కొల్లిపర: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల పరిషత్ పరిపాలన ఏఓ వి.చంద్రమోహన్, మం డల హౌసింగ్ ఏఈ సుబ్బారావు సూచించారు. శని వారం మండల కేంద్రం కొల్లిపర గ్రామంలో లేఅ వుట్ 2 జగనన్న కాలనీల్లో హౌసింగ్ డే కార్య క్రమంలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన నిర్వహిం చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో అధికా రులు మాట్లాడుతూ ప్రభుత్వం 2024 ఫిబ్రవరి మొదటివారంలో సామూహిక గృహప్రవేశ కార్యక్ర మాన్ని భారీఎత్తున చేపట్టనుందన్నారు. లబ్ధిదా రులు ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మొత్తం 2300 ఇళ్లు మంజూ రుకాగా 930 పూర్తయ్యాయని, మరో 580నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. మండలంలో జనవరి 31 నాటికి 398 మంది ఇంటి పూర్తి చేసే విధంగా సచి వాలయం ఇంజినీరింగ్ అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు వెలుగు పథకంలో ఉన్న మహిళా సభ్యులు బ్యాంకుల ద్వారా రూ.35,000 రుణాన్ని పొందవచ్చన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణస్థాయి ఆధారంగా ఎస్టీ, ఎస్సీ లబ్ధిదారులకు ఉన్నతి స్కీమ్ ద్వారా రూ.50,000 రుణం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకొని ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.

సచివాలయ ఉద్యోగులపై అంగన్‌వాడీల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం

డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ నాయకులు

తెనాలిఅర్బన్: వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగు లపై కొందరు అంగన్‌వాడీలు దౌర్జన్యానికి పాల్ప డుతున్నారని డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.శేషుబాబు, తెనాలి అధ్యక్షుడు వంశీ కిరణ్, తెనాలి రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు పి.వీరేంద్రప్రసాద్‌లు శనివారం ఒక ప్రక టనలో ఆరోపించారు. శనివారం తెనాలి పట్టణం లో ఇలాంటి ఘటన జరిగిందని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై జరుగుతున్న దౌర్జన్యాలను ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విధి నిర్వహణ చేస్తున్నా మని, తమ విధులకు అంగన్‌వాడీలు ఆటకం కలిగించవద్దని సూచించారు. ఇలాంటివి పునరావృ తం అయితే ఉన్నతాధికారులకు తెలియజేయడం తో పాటు చర్యలు తీసుకోవాలని కోరడం జరుగు తుందని హెచ్చరించారు. ప్రకటనపై సతకం చేసిన వారిలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.నరేష్, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సీహెచ్ ఆనంద్, ఎ.నాగా ర్జున, పి.ఆశదీప్, షేక్ మున్నీసా బేగం, బి.సతీష్, కె.శ్రీనివాసరావు, రాజ్‌కుమార్ ఉన్నారు.

కుష్ఠు సర్వేను సక్రమంగా నిర్వహించండి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఆరోగ్యాధికారిణి డాక్టర్ హెలెన్ నిర్మల

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణంలో త్వరలో నిర్వహిం చున్న కుష్ఠు వ్యాధి నిర్ధారణ సర్వేను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరి హెలెన్ నిర్మల ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో శనివారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 27నుంచి జనవరి 12వరకు కుష్ఠు వ్యాధి నిర్ధారణ సర్వేను ప్రభుత్వం నిర్వహిం చనున్నట్లు చెప్పారు. అందరూ దీనిలో పాల్గొ నాలని సూచించారు. లెప్రసీ డిప్యూటీ పారామె డికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణా ధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్ దాసరి విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అవహంతి హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

తెనాలిరూరల్: తెనాలి మండలం పెదరావూరు గ్రామంలోని మహా విద్యాపీఠంలో జగద్గురు ఆదిశంకరాచార్య సహిత అభయ హస్త సుబ్రహ్మణ్య స్వామి వార్ల వార్షిక బ్రహ్మో త్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడో రోజైన శనివారం సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రాతఃకాల పూజ, మూలమంత్ర అనుష్టానం జరిపారు. అనంతరం జగద్గురు ఆదిశంకరాచార్య స్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం నిర్వహిం చారు. అనంతరం ఆలయంలో అవహంతి హోమం జరిపారు. విద్యాపీఠం వ్యవస్థాపకుడు చింతపల్లి సుబ్రహ్మణ్యశర్మ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పిట్టలవానిపాలెం మండలం పిట్టలవా నిపాలెం గ్రామానికి చెందిన బొలగాని ఉమమహేశ్వరరా వుకు ఎమ్మెల్యే కోన రఘుపతి తన ఇంటి వద్ద శనివారం రూ.1.20లక్షల చెక్కు అందజేశారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, సర్పంచ్ యెహోషువా, నాయకులు ప్రసాద్ తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.